www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -282 శుక్రవారం 27 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# సంస్కరణల కింగ్ అస్తమయం

తీవ్ర అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చేరిన మన్మోహన్ సింగ్ పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచిన కాంగ్రెస్ సీనియర్ నేత

26/09/1932
26/12/2024



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



### ఆర్థికమంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
### పలువురు ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ,డిసెంబర్26ప్రజావినికిడి
భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన..

మిగతా 2లో

---

### వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన కేంద్రం!

రాజకీయాలకు అతీతంగా తీవ్ర విచారం వ్యక్తం చేసిన నేతలు
పూర్తి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

2లో

### దేశం దుఃఖిస్తోంది... మన్మోహన్ మృతిపై ప్రధాని మోదీ స్పందన



2లో

# అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



### గ్రూప్-1 ఫలితాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్, డిసెంబర్ 26ప్రజావినికిడి:
గ్రూప్1 అభ్యర్థులకు హైకోర్టులో మరోసారి చుక్కెదురైంది. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యంతరాలతో గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. గ్రూప్-1 ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను గురువారం విచారించిన హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది. మిగతా 2లో...

---

### సినిమా వాళ్ళ బెదరించే ప్రయత్నం

సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



2లో

### ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీ

ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీనీ కచ్చితంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్, డిసెంబర్ 26ప్రజావినికిడి:
బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా 'ఎమర్జెన్సీ'ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బిఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారని ఆరోపించారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామునమిగతా 2లో...

### దేశవ్యాప్తంగా కులగణన

సిఎం రేవంత్ సూచనకు సిడబ్లూసి పై ఆ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం
ఆమోదించిన కాంగ్రెస్
కులగణనతో దేశంలో విప్లవాత్మక మార్పులు: పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్



హైదరాబాద్, డిసెంబర్ 26ప్రజావినికిడి:
దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రా ల్లో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుందని అందువల్ల ఏఐసిసి వ్యూహాత్మకంగా ఆలోచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి సూచించారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశంలోనే మార్గదర్శిగా ఉందని, కేంద్ర ప్ర భుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశవ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలని సిఎం రేవంత్ అన్నారు. మిగతా 2లో...



# సంస్కరణల కింగ్ అస్తమయం

(మొదటి పేజీ తరువాయి)
ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహారావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల



రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని 'వ్యవస్థీకృత దోపిడీ మరియు చట్టబద్ధమైన దోపిడీ'గా మన్మోహన్ అభివర్ణించారు.
మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్, ప్రధాని మోడీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎంరేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.



# గ్రూప్-1 ఫలితాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)
హైకోర్టు తీర్పుతో గ్రూప్1 ఫలితాలకు ఆటంకం తొలగినట్లైంది. జీవో నెంబర్ 29తో పాటు రిజర్వేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ గ్రూప్-1 అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో తమ పిటిషన్లపై విచారణ జరిగే వరకు పరీక్షలు వాయిదా వేయాలని ప్రభు త్వాన్ని గ్రూప్1 అభ్యర్థులు కోరారు. పరీక్షలను వాయిదా వేసే ప్రసక్తే లేదని సిఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. దీంతో అభ్యర్థులు చివరి నిమి షంలో సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఆఖరి నిమిషంలో పరీక్షలను వాయిదా వేయలేమని సుప్రీం కూడా తేల్చిచెప్పింది. హైకోర్టులో దీనిపై తేల్చుకోవాలని సూచించింది.ఆ తరువాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను యధావిధిగా నిర్వహించింది. హైకోర్టులో గ్రూప్1 అభ్యర్థులు వేసిన పిటిషన్‌పై గురువారం విచారణకు వచ్చింది. గ్రూప్-1 ఫలితాలను ఆపాలన్న అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ నిర్ణ యం తీసుకుంది. అంతకు ముందుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రద్దు చేయాలంటూ గ్రూప్1 అభ్యర్థులు హైకోర్టు సింగిల్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్‌ను సింగిల్ బెంచ్ కొట్టివేసింది. రెండు రోజులకే సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు డివిజన్ బెంచ్‌లో పిటిషన్ వేయగా సింగిల్ బెంచ్ తీర్పుతో ఏకీభవించిన డివిజన్ బెంచ్ కూడా వారి పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ క్రమంలో పరీక్షలకు అడ్డంకులు తొలగడంతో ప్రభుత్వం ఈఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 మెయిన్ పరీక్షలు నిర్వహించింది. అయితే రిజర్వేషన్లు తేలేంతవరకు గ్రూప్-1 పరీక్షల ఫలితాలను ఆపాలంటూ అభ్యర్థులు మరోసారి హైకోర్టును ఆశ్రయించగా వారి పిటిషన్ కొట్టివేసింది

# ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీ

(మొదటి పేజీ తరువాయి)
ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. 'ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బిఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరు..జై తెలంగాణ అంటూ కెటిఆర్ వ్యాఖ్యానించారు.

# దేశవ్యాప్తంగా కులగణన

(మొదటి పేజీ తరువాయి)



ఈ విషయంలో సిడబ్ల్యుసి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించగా రేవంత్ రెడ్డి ప్రతిపాదనను సిడబ్ల్యుసి తీర్మా నం చేసి ఏకగ్రీవంగా ఆమోదించింది.
కర్ణాటకలోని బెల్గాంలో గురువారం ప్రారంభమైన సిడబ్ల్యుసి సమావేశంలో పాల్గొన్న సిఎం రేవంత్ మాట్లాడుతూ నియోజక వర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుం డా జాగ్రత్తగా ముందడుగు వేయాలన్నారు. చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చిన నేపథ్యంలో ఆ బిల్లు పై మనం ఎక్కవగా ప్రచారం చేయాలని సిఎం అన్నారు. బిజెపి మహిళా బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయని ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహారించాలని సిఎం రేవంత్ తెలిపారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సరిగ్గా వంద ఏళ్ల క్రితం ఇదే బెల్గాంలో మహాత్మా గాంధీని సిడబ్ల్యుసి ఏఐసిసి అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గాంధీని ఆచరిస్తున్నారని అందుకు ఆయన చెప్పిన సిద్ధాంతాలు, విధానాలే కారణమని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతో చేపట్టాలని నిర్ణయించిన కులగణనతో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఇది దేశం అంత స్వాగతించాల్సిన అంశమని ఆయన పేర్కొన్నారు. కులాల పేరిట, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించి పాలిస్తూ రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్న బిజెపి కుటిల రాజకీయ ఎత్తుగడలకు కులగణన చెంపపెట్టు లాంటిదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రారంభించిందని, తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలిపారు. తెలంగాణ కులగణన అత్యంత పకడ్బందీగా అన్ని వర్గాల ఆలోచనలను స్వీకరించి ఒక అద్భుతమైన ప్రశ్నావళి రూపొందించి సర్వే చేయించడం జరిగిందని, ఇప్పటికే 90 శాతం కులగణన పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని, చరిత్ర ను తిరగరాయాలని చూస్తుందని ఇలాంటి తరుణంలో దేశానికి సేవలు, త్యాగాలు చేసిన కాంగ్రెస్ చరిత్ర కారుల, త్యాగ పురుషుల జీవితాలను నేటి తరానికి వివరించాలని పిసిసి అధ్యక్షుడు సూచించారు.

## వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన కేంద్రం!


భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అస్తమయం చెందారు. ఆయన మృతి రాజకీయాలకు అతీతంగా అందరినీ విషాదానికి గురిచేసింది. మన్మోహన్ మృతి నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారం రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది.
రేపటి (డిసెంబరు 27) ప్రభుత్వ కార్యక్రమాలన్నింటినీ రద్దు చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో కేంద్ర క్యాబినెట్ సమావేశం కానుంది. కాగా, మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని నిర్ణయించారు.

# దేశం దుఃఖిస్తోంది...
## మన్మోహన్ మృతిపై ప్రధాని మోదీ స్పందన

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విశిష్ట నేతల్లో ఒకరైన మన్మోహన్ కన్నుమూయడం పట్ల దేశం దుఃఖిస్తోంది అంటూ మోదీ ట్వీట్ చేశారు. నిరాడంబరమైన కుటుంబం నుంచి వచ్చి ఎంతో ఎత్తుకు ఎదిగిన మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్తగా పేరు తెచ్చుకున్నారని మోదీ కొనియాడారు. ఆర్థిక మంత్రి సహా, వివిధ హోదాల్లో పనిచేశారని, అనేక ఏళ్లుగా మన దేశ ఆర్థిక రంగంపై ఆయన బలమైన ముద్ర వేశారని కీర్తించారు. పార్లమెంటు సభ్యుడిగా, ఏదైనా అంశంలో జోక్యం చేసుకున్నారంటే అందులో ఎంతో వివేకంతో కూడిన ఆలోచన ఉండేదని మోదీ వివరించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు మన ప్రధానిగా ఆయన విస్తృతమైన కృషి చేశారని కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో తాను గుజరాత్ సీఎంగా ఉన్నానని, ఆ సమయంలో తనతో క్రమం తప్పకుండా మాట్లాడేవారని మోదీ గుర్తుచేసుకున్నారు. పాలనకు సంబంధించి అనేక అంశాలపై తాము మాట్లాడుకునేవారమని, ఆయన మాటలో విజ్ఞానం, నడవడికలో వినయం కనిపించేవని తెలిపారు. ఈ విషాద సమయలో ఆయన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు, అసంఖ్యాక అభిమానులకు సంతాపం తెలియజేసుకుంటున్నానని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# సినిమా వాళ్ళు బెదరించే ప్రయత్నం
## సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 26ప్రజావినికిడి:
సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు.




# అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

**సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు**

హైదరాబాద్, డిసెంబర్ 26ప్రజావినికిడి:
కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ



ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు.'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం.
తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై పట్టింపు ఏది.?

## మూడు ముడుపులు.. ఆరు అక్రమ నిర్మాణాలుగా మారిన దుండిగల్ మున్సిపల్..

**ప్రేక్షక పాత్ర పోషిస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు..**

**ముడుపులు ముఖ్యం.. చర్యలు శూన్యం..**

**ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ బరితెగిస్తున్న అక్రమ నిర్మాణదారులు..**





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
దుండిగల్ పురపాలక పరిధి గండిమైసమ్మ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.ఎక్కడ చూసినా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు షెడ్ లు కనబడుతుండడం ఇక్కడ ప్రత్యేకత.కండ్ల ముందే కళ్ళు చెదిరే నిర్మాణాలు జరుగుతున్న అటువంటిదేమీ లేదని బుఖాయించడం ఇక్కడి అధికారులకు పరిపాటిగా మారింది. గండి మైసమ్మ డి.పోచంపల్లి రహదారి లో అనుమతులకు విరుద్ధంగా నాలుగు అంతస్తు భవన నిర్మాణం అదేవిధంగా షెడ్లు మూడు పువ్వులు ఆరు కాయలుగానిర్మాణాలు జరుగుతున్నాయి. దానిపై ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.అక్రమార్కులు ఇష్టారాజ్యంగా పదుల సంఖ్యలో అక్రమ షెడ్ల నిర్మాణాలుచేపడుతున్న అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం నిద్రమత్తులో మునిగిపోతున్నారని విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి అక్రమ నిర్మాణాలుజరగకుండా అడ్డుకోవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దుండిగల్ పురకపాలక పరిధిలో ఏ నిర్మాణం చేపట్టిన అనుమతి తప్పనిసరి కానీ అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా టౌన్ ప్లానింగ్ అధికారులతో ములకత్ అయ్యి బేరసారాలు కుదుర్చుకొనిఅడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.. అయినప్పటికీ దాన్ని ఆచరించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మామూళ్లకు అలవాటు పడి పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన అధికారులు దృష్టికి తీసుకెళ్లిన తూతూ మంత్రంగానే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం యజమానుల ద్వారా అందిన కాడికి దండుకుంటూ అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ తీరు మార్చుకొని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటారా.. లేదంటే ఇలాగే అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తారా... స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే తీరు మార్చుకున్నట్లుగా భావించొచ్చు. అదేవిధంగా ప్రవర్తిస్తే ఎద రాజా తదా ప్రజా అన్నట్టు ఉంటుంది.మీ వ్యవహారం..

---

## చిన్నారి శ్రీతేజను పరామర్శించిన మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు..

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఇటీవల పుష్ప-2 సంధ్య థియేటర్ లో సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో గాయపడి నగరంలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి శ్రీతేజను మాజీ మంత్రి అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్ రావు,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరామర్శించి చిన్నారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీష్ రావు తో పాటు పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,శ్రీనివాస్ గౌడ్,ఉన్నారు.

## శ్రీచిత్తారమ్మ దేవి జాతరలో పాల్గొన్నాలని ఎమెల్సీ శంభీపూర్ రాజు కు ఆహ్వానం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో జనవరి 19వ తేదీన జరగనున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతరలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని ముఖ్య అతిథిగా హాజరు కావాలని గురువారం శంభీపూర్ కార్యాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్, బాలరాజు,నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

## వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసిన ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.

## బూర్జువా వర్గ రాజకీయాలను కులాదోసి కార్మిక రాజ్యాన్ని ఏర్పాటుచేసేది సిపిఐ పార్టీ...

**సిపిఐ ఆవిర్భావదినోత్సవ వేడుకలో సిపిఐ నాయకులు..**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జండాను కుత్బుల్లాపూర్ మండలంలోనిషాపూర్నగర్,గాజులరామారంజగద్గిరిగుట్ట,రంగారెడ్డి నగర్ డివిజన్లలో ఉన్న పార్టీ దిమ్మెల దగ్గర ఎగురవెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమాలకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సీనియర్ నాయకులు ఏసురత్నం లు పాల్గొని జండాలను ఎగురవేసి మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆపట్టి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం,పున్నావురాయిలర్ పోరాటం,తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిన చరిత్ర ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. తాము నమ్ముకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం,కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా,డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు.నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని,ప్రజల సమస్యలైన విద్య,వైద్యం,ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం,దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని కావున ప్రజలకు వాస్తవాలను చెప్పి బీజేపీ చేస్తున్న అబద్దలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు. ప్రజలకు ఉచిత విద్య,వైద్యం,నివాస గృహాలు,చదువుకు తగ్గ ఉపాధి,కార్మిక భద్రత,వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని,నేడు ప్రజలు కనీస నిత్య జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శతంగా ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని కావున సిపిఐ శతబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ షాపూర్ నగర్ కార్యాలయంవద్ద, లెనిన్ నగర్, శ్రీనివాస్ నగర్,శ్రీరామ్ నగర్, మక్దుం నగర్,బీరప్ప నగర్,జగద్గిరిగుట్ట,అంజయ్య నగర్ ,గుబుర్గుట్ట, గిరీనగర్,రంగారెడ్డి నగర్,గాంధీ నగర్ కార్యాలయం వద్ద జండాలను ఎగురవెయ్యడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్,మండల సహాయ కార్యదర్శులు దుర్గయ్య,నర్సింహరెడ్డి,కోశాధికారిసదానంద్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమవతి,సత్యవతి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు భాస్కర్,ఉపాధ్యక్షులు రాములు,బాబు, సీనియర్ నాయకులు సీ.వెంకటేష్,కార్యవర్గ సభ్యులు సహదేవరెడ్డి, కృష్ణ, నర్సయ్య, వెంకటేష్,మల్లన్న, యాకుబ్,శ్రీనివాస్, చంద్రయ్య, సాయిలు, సిపిఐ నాయకులురాంరెడ్డి,బాలరాజ్,నర్సయ్య,శ్రీశైలం,మునలయ్య,రాములు,చారి,దక్షిణమూర్తి,ఇమామ్,యాదగిరి, శ్రీకాంత్,యాదయ్య,శ్రీను,అనిల్,మజ్జిగౌరి,శ్రీనివాసులు,తిరుపతి తో పాటు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొని ఎర్రజండా ఆవిష్కరణను జయప్రదం చెయ్యడం జరిగింది.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ని ఘనంగా స్వాగతించిన బీజేపీ శ్రేణులు..

**నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ని ఆత్మీయముగా పలకరించిన కేంద్ర మంత్రి.. కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు బండి సంజయ్..**

**"నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రభుత్వ అధికారిక కార్యక్రమము మక్తల్ లో పాల్గొనటానికి వెళుతున్న బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ని షాద్ నగర్ బై పాస్ లో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,అందే బాబయ్య,విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. వారితో పాటు భూపాల చారి,భూషణ్ పట్టణ అధ్యక్షులు,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,శేరీ విష్ణువర్ధన్ రెడ్డి,చెట్ల వెంకటేష్ పాల్గొన్నారు.
ఇందులో భాగంగా బండి సంజయ్ శ్రీవర్ధన్ రెడ్డి కార్యకర్తలను ఆత్మీయముగా పలకరించారు.కార్యకర్త నాయకుడు ఐతే పార్టీకి కార్యకర్తలకు అండగా ఉంటాడని బండి సంజయ్ విషయములో అనేక సందర్భాలలో రుజువైనదీ అన్నారు.తెలంగాణ లో పార్టీ విస్తరణలో సంజయ్ పాత్ర చాల గొప్పదని ఎన్ని ఇబందులు ఎదురైన పోరాటం చెసిన పటిమ గల నాయకుడని అన్నారు.అన్ని పార్టీల కన్నా బీజేపీ చాలా భిన్నమైనదని,బండి సంజయ్ కుమార్ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగారని,ఇలాంటి నాయకులు నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇస్నాతి శ్రీను,జె. నర్సింహా,కుడుముల బాలరాజు,గట్టొజు విజయ్,రమేష్,సొప్పరి నర్సింహా,రంగన్న,బాల్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,మోహన్ సింగ్,నర్సింహా యాదవ్,మహేందర్ రెడ్డి,మహేష్,బోయ అశోక్,రవి నాయక్, నర్సింహా ముదిరాజ్,శ్రీనివాస్ శెట్టి,గణేష్,శివశంకర్ మరియు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శాంతి భద్రతలను నాశనం చేస్తున్న సినిమా ప్రపంచం..


## పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ.. సదానంద రెడ్డి..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రజల క్షేమం,సంక్షేమం, శ్రేయస్సును గాలికి వదిలేసిన సినిమా రంగం.. 26-12-2024 గురువారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రితో సినిమా ఇండస్ట్రీ పెద్దల సమావేశం విజయవంతం కావాలని కోరుకుంటూసినిమా హీరోలు, హీరోయిన్ల జీవితాలు ప్రజలకు ఆదర్శవంతంగా, నీతివంతంగా, ధర్మబద్ధంగా ఉండాలి. వీరు ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని, మనోనిబ్బరాన్ని నింపే విధంగా సినిమా పెద్దల జీవితాలు ఉండాలి. కానీ ప్రస్తుతం సినిమా రంగంలో జరుగుతున్నది ఏంటి..? అందరూ ఒక్కసారి ఆలోచించండి.ప్రజల డబ్బును, బలహీనతలను, సమయాన్ని,మనశ్శాంతిని లాగేసుకుంటున్న సినిమా రంగాన్ని తప్పనిసరిగా నియంత్రించ వలసిందే.

"పుష్ప 2" సినిమా బెనిఫిట్ షో సందర్భంగా 04-12-2024 నాడు హైదరాబాద్ సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన మహిళకు సినిమా ప్రియులతో పాటు అందరూ శ్రద్ధాంజలి ఘటించవలసిందే. భవిష్యత్తులో ఇలాంటి అమానవీయ సంఘటనలు జరుగకుండా ప్రభుత్వము తప్పనిసరిగా తగిన విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి ప్రభుత్వానికి సూచన చేస్తున్నాడు. సినిమా ప్రపంచం వినోదాత్మకంగాను, సామాజిక స్పృహను పెంపొందించే విధంగాను, విజ్ఞానాత్మకంగానూ ఉండాలే తప్ప సమాజ వినాశనం చేసేదిగా, సమాజంలోఅశాంతిని, అలజడులను రగిలించేదిగా సినిమా రంగం ఉండకూడదు.

ప్రస్తుత సినిమా రంగం శాంతి,భద్రతలను నాశనం చేసేదిగాను, సమాజంలో డ్రగ్స్, మత్తు పదార్థాలు,




అసాంఘిక కార్యకలాపాలు, రౌడీయిజం,టెర్రరిజం లాంటి వాటిని ప్రోత్సహించేదిగా తయారయింది. నిజానికి సినిమా రంగం సమాజంలో ఆత్మీయతలను పెంపొందించేదిగాను, సామాజిక స్పృహను రగిలించేదిగాను ఉండాలి.కానీ సినిమా రంగం ఒక వ్యసనంగాను,ఒక బలహీనత గాను,ఒక శాపంగాను మారిపోయింది. కావున సినిమా రంగాన్ని కూడా సంస్కరించి,ప్రక్షాళన చేసి,శిక్షణకు గురి చేసేదిగా మారటం నిజంగా విచారకర విషయమే.వాస్తవానికి సినిమా రంగాన్ని రద్దు చేయటమే సమాజానికి ఎంతో ఉపయోగకరమని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి తన అభిప్రాయాన్ని మీడియా ముఖంగా ప్రజలకు తెలియపరుస్తున్నాడు.

# వంగవీటి మోహనరంగా విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ రావుల శేషగిరి..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ఉషా ముల్లపూడి హాస్పిటల్ హెచ్ ఏ ఎల్ కాలనీ వంగవీటి మోహనరంగా విగ్రహానికి అదేవిధంగా హెచ్ఎంటి పోచమ్మ టెంపుల్ దగ్గర,అలాగే ఎల్లమ్మబండ, కూకట్పల్లి టెంపుల్ బస్ స్టాప్ దగ్గర ఏర్పాటుచేసినటువంటి వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్



రావుల శేషగిరి,వాసు,కమలాకర్,ఆంజనేయులు,రవికాంత్,మూర్తి, రవి, భాస్కర్, సత్యనారాయణ,భరత్ శ్రీనివాస్, వీరబాబు,ప్రసాద్ కాపు సోదరులు ఉన్నారు.

# వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రసిద్ధి హాస్పిటల్ ఎం.డి జుకురి చైతన్య రాజు రక్తదానం శిబిరం ఏర్పాటు..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ సీ ఎం సలహాదారు. ప్రజా వ్యవహారాలు వేం నరేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మన్సూరాబాద్ ప్రసిద్ధి హాస్పిటల్ ఎం.డి జుకురి చైతన్య రాజు ఆధ్వర్యములో100 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య హాజరై రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మంచి మనసున్న వ్యక్తీ ఏ సమస్యతో ప్రజలు కలసిన పరిష్కారం చూపే మానవతా వాది వేం నరేందర్ రెడ్డి అని అన్నారు.అయన పుట్టిన రోజు సందర్భంగా 100 మందితో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చైతన్య రాజు ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పెరిక కుల నాయకులు డాచేపల్లి రవి,పిన్నని సందీప్,గుండాల రమేష్,చందు,రవి, అశోక్ రెడ్డి,నవీన్, నరేష్ తదితరులు పాల్గోన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవ వర్ధంతి..

## ఘనంగా వేడుకలు నిర్వహించిన శివరామ్ మిత్రమండలి..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవవర్ధంతి సందర్భంగా శివరామ్ మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో మయూరి లేఅవుట్ ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హొమ్ లో అనాధ పిల్లల వృద్ధులకు శివరాం మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి..పండ్లు పంపిణీ కార్యక్రమం చిన్నపిల్లలకు పాలు పంపిణీ చేయటం జరిగినది.ఈ సందర్భంగా శివరామ్ మిత్రమండలి మిత్రబృందం మాట్లాడుతూ,మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు శివరామ్ అకాల మరణం పొంది మా మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని వారిని మేము చాలా మిస్ అవుతున్నామన్నారు. అన్నా అని పిలిస్తే నేనున్నానని మా వెంట నిలబడి మాకు సహాయ సహకారాలు అందిస్తూ..ఎపుడూ చిరునవ్వుతో మమ్మల్ని పలకరించే శివ ఈరోజు మా మధ్య లేకపోవడం మాకు చాలా బాధాకరంగా ఉందని ఇప్పటికి ఐదు సంవత్సరాలు అయినా వారు ఇంకా మా కళ్ళముందే ఉన్నట్లు అనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వారుఎక్కడ ఉన్నా ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటుపల్లి వేదిక్,శివరాం మిత్రమండలి అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ, సోదరుడుశ్రీనివాస్, నేలపాటికరుణాకర్,కోటపాటిరమేష్,సోమేపల్లిఆదినారాయణ, మక్కెనవెంకట్రావు, అక్కినేని సుధాకర్, రాజాచౌదరి కాళపనేని, వెంకట్రావు కొమ్మినేని తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## గెలుపు,ఓటములు సమానంగా తీసుకోవాలి..




ప్రజావినికిడి,( కొందుర్గు): చౌదరిగూడ మండలం కేంద్రంలో 5 వ సీజన్ చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ముగింపు సందర్భంగా క్రీడాకారులకు బహుమతులు అందజేసి క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ,గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి,గెలిచిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలి ఓటమి చెందిన క్రీడాకారులు అధైర్య పడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలి అని పేర్కొన్నారు.రాబోవు రోజుల్లో క్రికెట్ ను ఒలింపిక్స్ క్రీడల్లో చేర్చే అవకాశం ఉందని తెలిపారు.అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు,మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు,బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఇజాజ్,మాజీ వైస్ ఎంపీపీ చంద్ర బాబు,మాజీ సర్పంచులుబాలరాజు, సలీం,నర్సింలు,గోపాల్ నాయకులు కార్యకర్తలు రవి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ని ఘనంగా స్వాగతించిన బీజేపీ శ్రేణులు..

## నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ని ఆత్మీయముగా పలకరించిన కేంద్ర మంత్రి.. కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు బండి సంజయ్..

## "నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రభుత్వ అధికారిక కార్యక్రమము మక్తల్ లో పాల్గొనటానికి వెళుతున్న బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ని షాద్ నగర్ బై పాస్ లో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,అందే బాబయ్య,విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. వారితో పాటు భూపాల చారి,భూషణ్ పట్టణ అధ్యక్షులు,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,శేరీ విష్ణువర్ధన్ రెడ్డి,చెట్ల వెంకటేష్ పాల్గొన్నారు.
ఇందులో భాగంగా బండి సంజయ్ శ్రీవర్ధన్ రెడ్డి కార్యకర్తలను ఆత్మీయముగా పలకరించారు.కార్యకర్త నాయకుడు ఐతే పార్టీకి కార్యకర్తలకు అండగా



ఉంటాడని బండి సంజయ్ విషయములో అనేక సందర్భాలలో రుజువైనదీ అన్నారు.తెలంగాణ లో పార్టీ విస్తరణలో సంజయ్ పాత్ర చాల గొప్పదని ఎన్ని ఇబందులు ఎదురైన పోరాటం చెసిన పటిమ గల నాయకుడని అన్నారు.అన్ని పార్టీల కన్నా బీజేపీ చాలా భిన్నమైనదని,బండి సంజయ్ కుమార్ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగారని,ఇలాంటి నాయకులు నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇస్నాతి శ్రీను,జె. నర్సింహా,కుడుముల బాలరాజు,గట్టోజు విజయ్,రమేష్,సొప్పరి నర్సింహా,రంగన్న,బాల్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,మోహన్ సింగ్,నర్సింహా యాదవ్,మహేందర్ రెడ్డి,మహేష్,బోయ అశోక్,రవి నాయక్, నర్సింహా ముదిరాజ్,శ్రీనివాస్ శెట్టి,గణేష్,శివశంకర్ మరియు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

హైదరాబాద్, డిసెంబర్ 26 ప్రజావినికిడి: బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు



ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

# కన్హా శాంతి వనంలో కమలేష్ ధాజీ ని డా.కె.లక్ష్మణ్ ఎంపి తో కలిసి ఘనంగా సన్మానించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
తిమ్మాపూర్ కన్హా శాంతి వనం కు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ విచ్చేయడం జరిగింది.ఇందులో భాగంగా కమలేష్ ధాజీ ని బిజెపి రాజ్యసభ ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.డిసెంబర్ 21న ఇంటర్నేషనల్ ధ్యాన దినోత్సవంగా అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగిందని,మన ప్రియతమ నాయకులు నరేంద్ర మోడీ,ధాజీ లాంటి ఎంతో మంది ఆధ్యాత్మిక ధ్యాన గురువులు కృషి వల్లనే సాధ్యమైందని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.ఇప్పటికే మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ప్రకటించడం,భారత ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీకగా భారతీయులు గర్వించదగ్గ



అంశమని అన్నారు.ఈ కార్యక్రమంలో యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్,మంగలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

## విషమంగా మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి



హైదరాబాద్, డిసెంబర్ 26ప్రజావినికిడి: నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరపున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

# చలితో ఉత్తరాది గజగజ

## దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

### రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం



న్యూఢిల్లీ, డిసెంబర్ 26ప్రజావినికిడి: జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవలో అంతరాయం

### అసహనం వ్యక్తం చేసిన ప్రయాణికులు




న్యూఢిల్లీ, డిసెంబర్ 26 ప్రజావినికిడి: రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహకానికి గురవుతున్నారు.

# ఖరీదైన కారుకు మంటలు

### 45 నిమిషాలు శ్రమించి మంటలు ఆర్పివేసిన సిబ్బంది



ముంబై, డిసెంబర్ 26ప్రజావినికిడి: మహారాష్ట్ర ముంబైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కోస్టల్ రోడ్‌లో కోట్ల ఖరీదైన లగ్జరీ లాంబోర్గినీ కారు మంటల్లో చిక్కుకుంది. బుధవారం రాత్రి 10:20 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని దాదాపు 45 నిమిషాలు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. గుజరాత్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఆరెంజ్ కలర్ కారు క్యాబిన్‌లో మంటలు వస్తున్న వీడియోను వ్యాపార దిగ్గజం గౌతమ్ సింఘానియా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఈ కారు ఖరీదు రూ.9 కోట్లు అని సమాచారం.

# కామారెడ్డిలో కలకలం ..

## అనుమానాస్పద పరిస్థితులలో ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మృతి

**కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో చెరువు వద్ద గాలింపు చర్యలు**

**చెరువు నుంచి ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మృతదేహాల వెలికితీత**

**పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య వ్యవహారం**



కామారెడ్డి డిసెంబర్ 26ప్రజావినికిడి: బిక్కనూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ సాయికుమార్, బీబీపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రుతి, సహకార సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ఆత్మహత్య చేసుకోవడం కామారెడ్డి జిల్లాలో కలకలాన్ని రేపింది. సిదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు నుంచి గురువారం ఉదయం రెస్క్యూ బృందాలు ఎస్ఐ సాయి కుమార్ మృతదేహాన్ని వెలికితీశాయి. బుధవారం రాత్రి ఇదే చెరువు నుంచి కానిస్టేబుల్ శ్రుతి, ఆపరేటర్ నిఖిల్ మృతదేహాలను బయటకు తీశారు. ఎస్ఐ సాయికుమార్‌తో పాటు మహిళా కానిస్టేబుల్ శ్రుతి, ఆపరేటర్ నిఖిల్ అనే యువకుడు నిన్న మధ్యాహ్నం ఒకేసారి అదృశ్యం కావడం జిల్లాలో హాట్ టాపిక్ అయింది. అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు చెరువులో బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు చెరువులో లభ్యమయ్యాయి. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో పోలీసులు ఎస్ఐ ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగించగా, గురువారం ఉదయం ఎస్ఐ సాయికుమార్ మృతదేహం లభ్యమైంది. ఎస్ఐ సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శ్రుతితో పాటు యువకుడు నిఖిల్ కలిసి చెరువు వద్దకు చేరుకున్నారా ? వారి మధ్య గొడవలు ఏమిటి..? ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు ? అనేది మిస్టరీగా మారింది. సాయికుమార్ గతంలో బీబీపేట పోలీస్ స్టేషన్‌లో పని చేశాడు. శ్రుతి కూడా అక్కడ కానిస్టేబుల్‌గా పని చేసింది. సాయికుమార్ బిక్కనూరుకు బదిలీ కాగా, శ్రుతి బీబీపేటలోనే కానిస్టేబుల్‌గా కొనసాగుతోంది. బీబీపేటకు చెందిన నిఖిల్ అనే యువకుడు సొసైటీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తూ కంప్యూటర్‌లు రిపేరు చేస్తుంటారు. పోలీస్ స్టేషన్‌లో కంప్యూటర్లకు కూడా ఏదైనా సమస్య వస్తే నిఖిల్ వెళ్లి రిపేరు చేస్తుంటాడని చెబుతున్నారు. అయితే ఈ ముగ్గురి మధ్య ఏమి జరిగింది..? గొడవ ఏమిటి..? ముగ్గురూ ఒకే ప్రదేశానికి వెళ్లి ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నారు..? అనే విషయాలు పోలీస్ దర్యాప్తు అనంతరం తెలిసే అవకాశం ఉంటుంది. ఈ వ్యవహారం పోలీస్ శాఖలో తీవ్ర చర్చనీయాంశం అయింది. విషయం ఎలా వెలుగులోకి వచ్చిందంటే.. బీబీపేట పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి బయలుదేరింది. అయితే మధ్యాహ్నమైనా కుమార్తె ఇంటికి రాకపోవడంతో గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్న ఆమె తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్టేషన్ నుంచి ఉదయమే వెళ్లిపోయిందని సిబ్బంది చెప్పడంతో ఆమె తల్లిదండ్రులు ఆందోళన చెంది వెంటనే అధికారులను సంప్రదించారు. అధికారులు స్పందించి ఆమె సెల్ ఫోన్ సిగ్నల్ ట్రేస్ చేయడంతో సదాశివనగర్ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకోవడంతో అక్కడ శ్రుతి సెల్ ఫోన్తో పాటు నిఖిల్ సెల్ ఫోన్ కూడా దొరికింది. సమీపంలోనే ఎస్ఐ సాయికుమార్‌కు చెందిన కారు, పాదరక్షలు, నిఖిల్ పాదరక్షలూ కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా, ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి.



## తెలంగాణలో భిన్నమైన వాతావరణం

హైదరాబాద్, డిసెంబర్ 26ప్రజావినికిడి: తెలంగాణలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. మంగళవారం నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా, పగటిపూట టెంపరేచర్లు భారీగా పడిపోతున్నాయి. చాలా జిల్లాల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు 25 డిగ్రీలుగా రికార్డయ్యాయి. మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో నిన్నటి నుంచి చిరుజల్లులు పడుతున్నాయి. వాతావరణం చల్లగా మారిపోయింది.

# రేవంత్‌కు సోఫా పంపాల్సిందే

### ఎక్స్ వేదికగా అంబటి సెటైర్లు



గుంటూరు, డిసెంబర్ 26ప్రజావినికిడి: ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలపై తరచూ విమర్శలు చేసే వైసీపీ నేత అంబటి రాంబాబు ఈసారి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. సినీ ప్రముఖులు ఆయనతో భేటీ అయిన టైంలో ఓ సెటైరిక్ పోస్టు పెట్టారు. ఎక్స్ వేదికగా పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందేనంటూ రాసుకొచ్చారు. పుష్ప-2లో 'సోఫా' సీన్స్ ఉంటాయి. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, తనకు అనుకూలంగా పని చేసే వాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో భారీ స్థాయిలో డబ్బు ఉంచి పంపిస్తుంటారు. అదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావించారు. అంటే డబ్బులు ఇస్తే సినిమా ఇండస్ట్రీ సమస్యలు పరిష్కరిస్తామంటూ అర్థం వచ్చేలా ఆయన ఈ ట్వీట్ చేశారు. సంధ్య థియేటర్ కేసులో మొదటి నుంచి అల్లు అర్జున్‌ను వైసీపీ వెనకేసుకొచ్చింది. అల్లు అర్జున్‌ను అనవసరంగా రేవంత్ ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆరోపించింది. ఇందులో ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పాత్ర ఉందని విమర్శలు కూడా చేసింది.

# ఇండియాలో కూటమి భగ్గుమన్న విభేదాలు

## ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

న్యూఢిల్లీ, డిసెంబర్ 26ప్రజావినికిడి: ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్



పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

# ప్రేక్షకుల ముందుకు వస్తున్న అనగనగా ఒక రాజు

## నవీన్ పొలిశెట్టి ప్రీవెడ్డింగ్ వీడియో రిలీజ్




జాతి రత్నాలు, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ సినిమాలతో హీరోగా సూపర్ బ్రేక్ అందుకోవడమే కాకుండా.. తన ఫ్యాన్ బేస్‌ను అమాంతం పెంచేసుకున్నాడు నవీన్ పొలిశెట్టి. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్‌పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు. చాలా రోజుల తర్వాత నవీన్ పొలిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రీ వెడ్డింగ్ వీడియో లాంచ్ చేశారు మేకర్స్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

## నిర్దోషిగా బయటకు వస్తా : జానిమాస్టర్



లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై జానీ మాస్టర్ క్లారిటీ ఇచ్చాడు. మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధం. న్యాయస్థానంపై నాకు నమ్మకం ఉంది. న్యాయస్థానంలో న్యాయం ఉంది కాబట్టే ఈరోజు ఇలా నేను బయటకు వచ్చి నా పని నేను చేసుకుంటున్నాను అని పేర్కొన్నారు. నా మనసుకు తెలుసు ఏం జరిగిందని.. ఆ దేవుడికి తెలుసు. నా విషయంలో తీర్పును న్యాయం స్థానం నిర్ణయిస్తుంది. న్యాయస్థానం నుంచి నేను నిర్దోషిగా బయటికి వస్తాను. ఆరోజు అందరి ముందుకు వచ్చి మాట్లాడుతాను. నేను ఇప్పుడు నిందితుడిని మాత్రమే. నాకు తెలిసింది ఒక్కటే విద్య. డాన్స్‌తో మిమల్ని ఎంటర్‌టైన్ చేయడం. మీ అందరి దీవెనల వల్లనే నేను ఇప్పుడు ఈ స్థానంలో ఉన్నాను.. మీ అందరిని అలరించడానికి కష్టపడతాను.. మీ ప్రేమ ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను అని ఆయన చెప్పుకొచ్చారు.

## నాకు సీఎం అయ్యే అవకాశం వచ్చింది... కానీ తిరస్కరించా :సోనుసూద్



బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోను సూద్. కరోనా కష్టకాలంలో తన పెద్ద మనసు చాటుకున్న విషయం తెలిసిందే. ఎంతో మందికి తనవంతు సాయం చేసి రియల్ హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఆ సమయంలో నెటిజన్లు సైతం సోనూని దేవుడిలా ట్రీట్ చేశారు. ఈ క్రమంలో సోను సూద్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం కూడా జరిగింది. ఆ ప్రచారంపై సోను సూద్ తాజాగా స్పందించారు. మూవీ ప్రొమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోను సూద్ మాట్లాడుతూ.. కొవిడ్ సమయంలో ప్రజలకు సాయం చేసినందుకు గానూ తనకు సీఎం, డిప్యూటీ సీఎం, రాజ్యసభ సభ్యుడు అయ్యే అవకాశాలు వచ్చాయని తెలిపారు. అయితే, ఆ అభ్యర్థనలను తాను సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పుకొచ్చారు. 'నాకు సీఎం ఆఫర్ వచ్చింది. నేను నిరాకరించడంతో డిప్యూటీ సీఎంని చేస్తానని చెప్పారు. జాతీయ నాయకులు నాకు రాజ్యసభ సీటు కూడా ఆఫర్ చేశారు. అయితే, ఆ ఆఫర్లను నేను తిరస్కరించాను. స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. అందుకే రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నా' అని ఈ రియల్ హీరో తెలిపారు. ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారని సోను సూద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ప్రజలు రెండు కారణాల వల్ల రాజకీయాల్లోకి వస్తారు. ఒకటి డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారం కోసం. వాటిలో దేనిపైనా నాకు ఆసక్తి లేదు. ప్రజలకు సాయం చేయడం కోసం రాజకీయాల్లోకి రావాలనుకుంటే.. అది నేను ఇప్పటికే చేస్తున్నాను' అని పేర్కొన్నారు.


## ఎల్లమ్మలో నాయికగా సాయిపల్లవి



సినిమాల ఎంపికలో సాయిపల్లవి చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది. కథలో కొత్తదనంతో పాటు ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ ఉంటేనే అంగీకరిస్తుంది. అందుకే ఆమె ఒప్పుకునే సినిమాల గురించి ప్రేక్షకులు ఆసక్తిని కనబరుస్తారు. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే..'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్నారు దర్శకుడు వేణు యెల్దండి. ఆయన తన తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ'ను తెరకెక్కించబోతున్నారు. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి దిల్‌రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్య కథాంశమిది. ఇందులో కథానాయిక పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఈ కథ సాయిపల్లవికి బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించిందట. అయితే ఈ వార్తలో వాస్తవమేమిటో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ప్రస్తుతం సాయిపల్లవి 'తండేల్' చిత్రంలో నటిస్తున్నది. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదలకానుంది. అనంతరం 'ఎల్లమ్మ' సినిమా పట్టాలెక్కుతుందని సమాచారం.

## క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న నాని

నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. సక్సెస్‌ఫుల్ 'హిట్' సినిమా ఫ్రాంఛైజీలో వస్తున్న మూడో చిత్రమిది. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంతి తిపిర్నేని నిర్మాత. శ్రీనిధిశెట్టి కథానాయిక. ప్రస్తుతం కశ్మీర్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నాని.. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా కనిపించనున్నారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని ట్కాస్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. కశ్మీర్ షెడ్యూల్‌లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నామని, ఇవి సినిమాలో హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జే మేయర్, రచన-దర్శకత్వం: శైలేష్ కొలను.



## దూరదర్శిని.. 90ల నాటి ప్రేమను గుర్తుచేస్తూ..



ప్రేమకు కాలంతో సంబంధం లేకున్నా, కొన్ని ప్రేమ కథలు మాత్రం చరిత్రలో చెరిగిపోని గుర్తులుగా నిలుస్తాయి. అలాంటి కథతోనే ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది దూరదర్శిని సినిమా. "దూరదర్శిని - కలిపింది ఇద్దరిని" అనే ట్యాగ్ తో రూపొందుతున్న ఈ చిత్రం 90ల నాటి నేపథ్యంలో ఒక భిన్నమైన ప్రేమ కథను ప్రేక్షకులకు అందించబోతోంది. ఈ చిత్రంలో హీరోగా సువిక్షిత్ బోజ్జా, హీరోయిన్‌గా గీతికా రతన్ నటిస్తుండగా కార్తికేయ కొమ్మీ దర్శకత్వం వహిస్తున్నారు. వరాహా మూవీ మేకర్స్ బ్యానర్‌పై బి. సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇక ఈ చిత్రం ఒక హృదయాన్ని హత్తుకునే ప్రేమ కథగా రూపుదిద్దుకుంటోంది. "దూరదర్శిని" పేరుతోనే 90ల కాలం గమనాన్ని అద్దం పట్టే ప్రయత్నం జరుగుతోంది. రిలీజ్ చేసిన టీజర్ లో బ్యాక్ గ్రౌండ్ ఆర్ట్ వర్క్ మంచి ఫీల్ ను కలిగిస్తోంది. హరి - వాణి అనే సున్నితమైన క్యారెక్టర్స్ మధ్యలో సినిమా కథ ఉంటుందని క్లారిటీ ఇచ్చేశారు. ఇక ఆ తరువాత వచ్చే ఇబ్బందులు, ప్రేమలో ఉండే ఎమోషన్స్ ను హార్ట్ కు టచ్ అయ్యేలా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ చిత్రానికి హీరో సువిక్షిత్ చాలా కష్టపడి పని చేశాడు. జెమిని సురేశ్ ఈ చిత్రంపై ఎంతో అభిమానం వ్యక్తం చేస్తూ, మంచి విజయాన్ని సాధిస్తుందని నమ్మకంగా చెబుతూ వచ్చాడు. 90ల ప్రేమను గుర్తుచేసే ఈ చిత్రం ప్రతీ ఒక్కరికి అనుభూతి పంచుతుంది" అని అన్నారు. ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించిన జెమిని సురేష్ మాట్లాడుతూ, "ఈ సినిమా నా కెరీర్‌లో ప్రత్యేకమైనది. 90ల కాలాన్ని అద్దం పట్టేలా దర్శకుడు అద్భుతంగా చిత్రీకరించాడు. ప్రేక్షకులను వారి స్వంత ప్రేమ కబుర్లకు తీసుకెళ్లే విధంగా ఈ కథ రూపుదిద్దుకుంది" అని వెల్లడించారు. సినిమాలో వాణి పాత్రలో నటిస్తున్న గీతికా రతన్ మాట్లాడుతూ, "ఈ చిత్రం 90ల నాటి స్వచ్ఛమైన ప్రేమను ఆవిష్కరించేలా రూపొందించబడింది. హరి, వాణి మధ్య ప్రేమకథ ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టులో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపారు. హరి పాత్ర పోషిస్తున్న సువిక్షిత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "90ల కాలాన్ని అద్దం పట్టేలా ఈ కథ నడుస్తుంది. ఇది ప్రతి ఒక్కరు వారు జీవించిన అనుభవాలను గుర్తు చేసుకునేలా ఉంటుంది. పాత్రలు, లొకేషన్లు అన్ని సహజంగా ఉండేలా డిజైన్ చేశాం. ఈ చిత్రంలోని భావోద్వేగాలు ప్రతీ ఒక్కరినీ కదిలిస్తాయి" అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సినిమాలో ముఖ్య పాత్రలు పోషించిన ఇతర నటీనటులు, టెక్నీషియన్లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. సంగీత దర్శకుడు ఆనంద్ గుర్రన్ అందించిన బాణీలు ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలుస్తాయని చిత్రబృందం తెలిపింది. ప్రేక్షకులను 90ల కాలం మనస్సులోకి తీసుకెళ్లే ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. 'దూరదర్శిని' అందించే అనుభవం ఎలాంటి గుర్తులను మిగిలిస్తుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613